కబ్జాదారుల నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

కడప సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : పెండ్లిమర్రి మండలం లో గుట్ట, కొండ పోరంబోగు ప్రభుత్వ భూములు మింగే స్తున్న కబ్జాదారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారికి కొమ్ముగాస్తున్న పెండ్లిమర్రి మండల తాసిల్దార్ ను సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కడప సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద పెండ్లిమర్రి మండలం కొండూరు గ్రామం ఉలవలపల్లె సర్వేనెంబర్ 1లో 100 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికార పార్టీ నాయకులు ప్రొక్లెన్ మిషన్‌తో చదును చేస్తున్న పనులను తక్షణం నిలుపుదల చేయాలని నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కాపాడాలని బుధవారం కడప సబ్ డివిజనల్ కలెక్టర్ (ఆర్డిఓ) మధుసూదన్‌కి విన్నవించిన కబ్జాదారులపై తాసిల్దార్ చర్యలు తీసుకోకపోగా వారికి సహకరించడం మూలంగానే

-2లో



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 22, డిసెంబర్ 2023 | 8 పేజీలు

అంగన్వాడీ సమస్యలపై ప్రభుత్వం దిగిరాకపోతే

మరో చారిత్రాత్మక ఉద్యమం

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ గౌరవాధ్యక్షులు ఈశ్వరయ్య

విశాలాంధ్ర-వేంపల్లె: అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం దిగిరాకపోతే మరో చారిత్రక ఉద్యమం తథ్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ గౌరవాధ్యక్షులు ఈశ్వరయ్య హెచ్చరించారు. వేంపల్లి ఐసిడిసి ప్రాజెక్టు ఆఫీసు దగ్గర ఉన్న పాపాగ్ని నదిలో వేంపల్లి ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ తో కలసి నదిలో మానవహారంగా ఏర్పడి వినూత్న నిరసన తెలియజేశారు అనంతరం ఐ సి డి సి ప్రాజెక్టు ఆఫీసు వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో పాల్గొని ఈశ్వరయ్య మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను సచివాలయ ఉద్యోగులతో బెదిరింపు ధోరణికి పాల్పడి కార్మికుల మధ్య చిచ్చుపెట్టి విభజించు పాలించు నినాదాన్ని తీసుకురావడం సరైంది కాదని సమస్య పరిష్కారం వరకు పోరాటంసాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్, మినీ వర్కర్స్, హెల్పర్స్ లక్షమందికి పైగా ఈరోజు నుండి నిరవధిక సమ్మెకు అనుబంధ అంగన్వాడీ రాష్ట్ర సం ఘాల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో సమ్మె జరుగుతున్న సందర్భంలో వారికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. జగన్ ప్రభుత్వం పక్క రాష్ట్రమైనటువంటి తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ వంటి కార్మికవర్గాల పైకి కండకావరంతో దాడికి దిగి భంగపడ్డ కేసీఆర్ సర్కారు నుండి జగన్ సర్కారు గుణపాఠం నేర్చుకోకపోవడం జగన్ ప్రభుత్వం శ్రామిక మహిళలపై దాడికి దిగి రాజకీయ ప్రతిపక్షాల్ని కోల్పోయాక దిగివచ్చి సమ్మెను విరమింప చేసిన ఫలితం ఉండదని, తన పాదయాత్రలో ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చక పోవడంలో పూర్తి స్థాయిలో విఫలమయ్యారని వారన్నారు. అంగన్వాడీ శ్రామికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రెండున్నర నెలల నుండి మూడు సంఘాల ఆధ్వర్యంలో ఐక్య కృషి చేస్తున్నారని. ప్రభుత్వ మరియు పోలీసుల ఆంక్షల్ని ఛేదించుకొని ఎట్టకేలకు విజయవాడకు చేరిన సుమారు మూడు వేల మందిని నిర్బంధంలో ఉంచినప్పటికీ జగన్ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అందువల్లనే సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. సమ్మె లక్ష మందికి పైగా చేస్తున్న పెద్ద సమ్మె! మహిళా శ్రామికవర్గం చేస్తున్న కీలక సమ్మె మిలియన్ల మంది శిశువులకు రెండో తల్లులై పోషణ బాధ్యత చూసే మాతృమూర్తుల సమ్మె! లక్షలాది గర్భవతులు, బాలింతల సంరక్షణ బాధ్యత చూసే సమాజ సేవకురాళ్ళ సమ్మె! రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలన్నిటా ఊరూరా, వాడవాడలా, ఇంటింటా తమ వాణిని వినిపించే విస్తృత స్థాయి సమ్మె ఈ ఐదు ప్రాధాన్యతలు గల అంగన్వాడీ సమ్మె విస్తృత ప్రజాదరణతో ముమ్మాటికీ జయప్రదం అవుతుంది. తిరుగులేని నిప్పులాంటి నిజమిది. ఐతే ఇటీవల తెలంగాణ అంగన్వాడీ కార్మిక సమ్మె అణచివేత కోసం కేసీఆర్ సర్కారు ఓ యుద్ధం చేసి మూతి పగలగొట్టుకొని దిగివచ్చి పరిష్కారం చేసింది. అదే దారిలో అడుగులు వేసి పరిష్కరించాలని అన్నారు. అద్దె సూటు వేసుకొని యూట్యూబ్ ఛానల్ పెట్టుకుని అంగన్వాడీలను, రేషన్ డీలర్లను, హాస్టల్ వార్డన్లను, బెదిరించుకుంటూ తిరుగుతున్న ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి ఏపీ అంగన్వాడీ కార్యకర్తలు ఏమైనా బీఈడీ చేశారా జీతాలు పెంచడానికి అని మాట్లాడ్డం సరైంది కాదని నువ్వు ఏం కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నావని 5 లక్షల రూపాయలు జీతం తీసుకుంటున్నావు నీ కింద పని చేస్తున్న 14 మంది డైరెక్టర్లు ఏం ఊడబడుస్తున్నారని రెండు లక్షల రూపాయలు జీతం తీసుకుంటున్నారు రాష్ట్రంలో తల్లుల పిల్లల పిల్లల సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు కనీస వేతనం ఇవ్వడానికి ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవనడం సిగ్గుచేటని విమర్శించారు జగన్మోహన్ రెడ్డి నీ పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల తరఫున శుభాకాంక్షలు తెలుపుతూ మీరు 25 లక్షల రూపాయల బాత్రూం లాంటి నిర్మాణాలు ఎన్నో నిర్మించుకుని పదికాలాల పాటు అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకుంటూ నువ్వు మళ్ళీ పుట్టిన సందర్భం గా అయిన అంగన్వాడీ కార్యకర్తల సమస్యల గురించి ఆలోచించి వాళ్ళ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో ఉద్యమం మరింత ఉధృతమై రాష్ట్రం దావానంలో మండుతుందని ఆ మంటలు తాకిడిని నీ ప్రభుత్వం ఎదురుకోవాల్సి హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజుల, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, సహాయ కార్యదర్శి బ్రహ్మం, వేంపల్లి ప్రాజెక్టు:అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అధ్యక్షురాలు సరస్వతి కార్యదర్శి శైలజ, లలిత ,శ్రీదేవి, శ్యామల, ప్రభావతి, వనిత లక్ష్మీదేవి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇవిఎం, వివి ప్యాట్‌పై అవగాహన

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : జిల్లా కలెక్టర్ గిరీష అదేశాల మేరకు ఓటింగ్ యంత్రాలు ఇవిఎం వివి ప్యాట్‌పై వాహనం ద్వారా గురువారం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వి.మల్లికార్జున రెడ్డి, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తహశీల్దార్ బి రామమోహన్, ఎన్నికల డిటి ఎ.శిద్దేశ్వరరావు ఆధ్వర్యంలో కోడూరు టౌన్ లో కొత్త బజారు, పాత బజారులో విస్తృత ప్రచారం చేపట్టారు.ఓటర్లు ఓటు వేసే విధానంపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటర్లు ఎంచుకున్న అభ్యర్థి సీరియల్ నెంబర్, పేరు గుర్తుతో ఒక బ్యాలెట్ కాగితం ముద్రించి చూపుతుందన్నారు. బ్యాలెట్ కాగితం 7 సెకండ్లు మాత్రమే కనపడుతుందని ఇవిఎం వివి ప్యాట్ ఆపరేటర్ అవగాహన కల్పించారు. వాహనం ద్వారా నియోజకవర్గంలోని 5 మండలాలు రైల్వేకోడూరు, ఓబులవారి పల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు మండలాలలో వాహనం ద్వారా ప్రచారం చేపట్టనున్నారు.

పోస్టల్ శాఖ నిర్లక్ష్యం

- మరమ్మత్తుకు నోచుకోని ప్రింటర్
- వ్యయప్రయాసలకోర్చి ప్రొద్దుటూరుకు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి మెయిన్ బజారులో గల పోస్టల్‌శాఖ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది నిర్లక్ష్యం ఫలితంగా రిజిస్టర్ పోస్టు చేయదలచిన వారు వ్యయ ప్రయాసలకోర్చి ప్రొద్దుటూరుకు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడి కార్యాలయంలోని ప్రింటర్ చాలారోజులుగా పనిచేయడం లేదు. ఫలితంగా రిజిస్టర్ పోస్టుకు సంబంధించిన రశీదు పత్రాలు ఇచ్చే వీలు లేకపోవడంతో రిజిస్టర్ పోస్టు పంపేవారు ఇబ్బందులకు గురవుతున్నారు. సాక్షాత్తు స్థానిక ఓ ప్రభుత్వ కార్యాలయం నుండి రిజిస్టర్ పోస్టు చేయాల్సి ఉండగా సదరు కార్యాలయ సిబ్బంది మూడు రోజులుగా తపాలా శాఖ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో వీరు ప్రొద్దుటూరు వెళ్ళాల్సి వచ్చింది. ప్రింటర్ యంత్రాన్ని గంటల వ్యవధిలో బాగు చేసుకొనే వీలున్నప్పటికీ సంబంధిత ఉద్యోగులు, సిబ్బంది తాత్సారం చేయడం ఏమిటో వినియోగదారులకు బోధపడడం లేదు. రిజిస్టర్ పోస్టుతో అవసరం ఉన్న విద్యా ర్థులు, ప్రభు త్వ కార్యా లయాల యంత్రాంగం ప్రధానంగా ఇబ్బందు లకు గురవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నా యి. ఈ నేపథ్యంలో ఈ విషయంపై ఉన్నతాధికారుల వివరణ కోరేందుకు ప్రొద్దుటూరులోని ప్రధాన తపాలా కార్యాలయానికి చెందిన మూడు ల్యాండ్ పోన్ల ద్వారా ప్రయత్నించగా (085642 – 52816, 42600, 52866) ఏ ఒక్కరూ ఫోన్ తీయకపోవడం ఆ శాఖ పనితీరుకు అద్దం పడుతోంది. కుందేటి నడకను తలపిస్తున్నట్లు ఆ శాఖపై ఇప్పటికే (తపాలా) విమర్శలు ఉన్న తరుణంలో వాటికి బలాన్ని చేకూరుస్తూ సిబ్బంది, ఉన్నతాధికారులు సైతం విధుల నిర్వహణలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంపై ఆ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వాడవాడలా సీఎం జగన్ జన్మదిన వేడుక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ముఖ్య మంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుక గురువారం ఇక్కడి వాడవాడలా ఘనంగా జరిగింది. వైసీపీ శ్రేణులు ఎక్కడికక్కడే కేకులు కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి సారధ్యంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ కాలనీలోని మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ షాహిద్ కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. అలాగే విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు పాఠశాలల్లో సీఎం జగన్ జన్మదినం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 8వతరగతి విద్యార్థు లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి ట్యాబులు పంపిణీ చేశారు. మెయిన్ పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు సుబ్బిరెడ్డి వైసీపీ ప్రభు త్వం విద్యాభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమాలలో విద్యార్థి విభాగం నాయకులు అబ్దుల్, మహబూబ్ బాష, రుద్రసేనా రెడ్డి, రఘురాముడుతో పాటు పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూహక్కు చట్టంతో పేదల భూములకు రక్షణ లేదు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వం అవలం బిస్తున్న కొత్త ఏపి భూహక్కు చట్టం తో పేదల భూ ములకు రక్షణ ఉండదని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అద్దెపల్లి వెంకటరామరాజు పేర్కొన్నారు. గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి టోల్ గేట్ గాంధీ విగ్రహం వద్ద నిరసన అనంతరం టోల్ గేట్ నుండి బస్టాండ్ వరకు న్యాయ వాదులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. హోరెత్తించే నినాదాలతో ప్రాంగణం అంతా దద్దరిల్లి పోయింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చట్టంతో పేద ప్రజల భూములపై లీగల్ పరిజ్ఞానం లేని అధికారులే శాసించే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ చట్టం పేదల పాలిట శాపంగా మారిపోయిందన్నారు. కొత్త చట్టంతో పేద ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఏపి కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ న్యాయవాదులు ఆర్ సి సురేష్ బాబు, శిద్దిలింగం మధుసూదన్, సురేష్ రెడ్డి, ఇందిర, మూకాంబిక, శంకర్ రెడ్డి, చంద్రమోహన్, చెంచురామయ్య, బివి రమణయ్య, వీరమల్ల కృష్ణ, సింగమాల నరసింహారావు పాల్గొన్నారు.

అభివృద్ధి ఇప్పుడు కనపడిందా: మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇప్పటికిప్పుడు అభివృద్ధి అంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కడప నియోజకవర్గ ఇంచార్జి ఆర్ మాధవి అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేయించడం సిగ్గు చేటు అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్ పుట్టినరోజు వేడుకలు హఠాత్తుగా చేయడం విడ్డూరంగా ఉందన్నా రు. జగన్ ఏమన్నా స్వాతంత్ర సమరయోధుడా అని ప్రశ్నించారు. స్వచ్ఛందంగా అభిమానం తో జన్మదిన వేడుకలు జరగాలి కానీ బలవంతం గా చేయకూడదన్నారు. కడప లో జగన్ పర్యటన తో వైసీపీ, అధికారుల హడావిడి అంతా ఇంత కాదన్నారు. గత 4 ఏళ్లుగా గుర్తుకు రాని అభివృద్ధి ఇప్పుడు డిప్యూటీ సిఎం అంజాద్ బాషా కు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు ఇటువంటి ఎన్ని హడావిడిలు చేసినప్పటికీ ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరుఅన్నారన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయని జిమ్మిక్కులు చేస్తున్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. సామాన్య ప్రజలు రోడ్లు లేక ఎంత ఇబ్బందులు పడుతున్నారో ఒక్కసారి చూడండన్నారు. కొద్ది నెలలుగా కడప నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తమైన ప్రజలు అల్లాడిపోతున్నా రన్నారు. నారా లోకేష్ ముగింపు యాత్ర కు ప్రజలు సునామి లాగా వచ్చారన్నారు. ఒక్క ఛాన్స్ అని రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారు.

26న మహా గురుకులం ప్రారంభోత్సవానికి సిద్ధం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఆంధ్రప్రదేశ్ బీఆర్ అంబేద్కర్ మహా గురుకులాన్ని (బాలురు) ఈనెల 26వ తేదిన కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్‌రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లాకలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి ఈ నెల 26వ తేదిన ప్రారంభోత్సవం ఉంటుందని అధికారు లు ప్రారంభో త్సవానికి సిద్ధం చేయాలని మైదుకూ రు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. బుధవారం గురుకుల పాఠశాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ బీఆర్ అంబేద్కర్ మహా గురుకులా న్ని బాలురకు వసతిగృహా న్ని 21కోటి 17లక్షలు నిధులుతో విద్యా ర్థుల వసతి కొరకు ఖర్చు చేసి నూతన బిల్డింగును నిర్మాణం చేసిందని అన్నా రు. జూన్ నాటికి 5వ తరగతి నుండి ఇంటర్ వరకు 1000మంది విధ్యార్థులు ఉండే విధంగా వసతులను కల్పించడం జరిగిందని అన్నా రు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ వీరనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ మూర్తి, జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవిందారెడ్డి, స్థానిక సర్పంచ్ రాయపాటి లక్ష్మిదేవి, మన్యం శంకర్‌రెడ్డి, సోమిరెడ్డిపల్లె పరసతి సంఘం చైర్మన్ సుబ్బారెడ్డితో పాటు వైసీపీ నాయకులు కొండా వెంకట్రామిరెడ్డి, జోగయ్య, సుబ్బరాజా పాల్గొన్నారు.

యర్రగుంట్లలో రూ.50కోట్లతో అభివృద్ధి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి 11వ కౌన్సిల్ వార్డులో గురువారం గడపగడపకు కార్యక్రమం పేరిట స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ పెన్నా రశీద్‌తో కలిసి పర్యటించారు. వార్డు ప్రజలను ఆత్మీయ పలకరింపుతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా నేతలు సమస్యలేవైనా ఉంటే తమ దృష్టికి తేవాలని అవి తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. వార్డు కౌన్సిలర్ పెన్నా రశీద్ ప్రతి ఇంటి వద్ద ముందుండి నాయ కులు వచ్చిన విషయాన్ని చెబుతూ కలియతిరిగారు. కాలినడకన పర్యటిస్తూ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సమస్యలపై ఆరా తీశారు. అలాగే సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగితెలుసుకు న్నారు. పర్యటనలో నాయకులకు అడుగడుగునా బాణాసంచా పేలుళ్లు, పూలమాలలతో ఘనస్వాగతం లభించింది. ఎమ్మెల్యే ప్రజలతో మమేకమవుతూ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశ్నలు సంధించి జవాబులు ఆలకించారు. పలువురు తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు పలు సామాజిక, వ్యక్తిగత సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వాటి సాధ్యాసాధ్యాలను వివరించి పరిష్కారం అయ్యేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

యర్రగుంట్లలో రూ.50కోట్లతో అభివృద్ధి: ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలికవసతుల కల్పనకు వీలుగా పలు అభివృద్ధి పనులు చేపట్టామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులకు వివరించారు. నాలుగున్నరేళ్ల లో సుమారు 50కోట్ల తో పలురకాల పనులను పూర్తి చేశామన్నారు. ముఖ్యంగా దశాబ్దాల వలసపల్లె రస్తాకు పరిష్కారం చూపామన్నారు. గతానికి భిన్నంగా తన హయాంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ కరీముల్లాతో పాటు యూసఫ్, కోకోకోల గౌస్, షారుక్, ఇస్మా యిల్, అస్లాబాయి బ్రదర్స్, షర్ఫుద్దీన్, దివాకర్‌రెడ్డి, బోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఎస్ షాహిద్, షంషీర్ బాష, మహ్మద్ ఆలీ, నన్నాబచ్చా, ఫక్రుద్దీన్, మహ్మద్ రఫీ, దాసరి సూర్యనారాయణరెడ్డి, రామలింగారెడ్డి, కెవి సుబ్బారెడ్డి, నిడిజువ్వి రాజారెడ్డి, రామిరెడ్డి ప్రతాపరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, సీనియర్‌నాయ కులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రె స్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు, పీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, విశిష్ట అతిథిలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తులసి రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ అనేది రెండు గ్రీకు పదాల కలయిక 'క్రిస్' అంటే క్రీస్తు 'మస్' అంటే ఆరాధించడం క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించడం. దేవుడు తాను సృష్టిం చిన మనుషుల్ని ఎంతో ప్రేమించాడు పాపులను రక్షించేందుకు పరలోకాన్ని విడిచి తాను కూడా భూలోకంలో మనిషిగా జన్మిం చాడని అన్నారు. గుండ్లకుంట శ్రీరాములు మాట్లా డుతూ యేసుక్రీస్తు ఈ భూమి మీద 32 సంవత్స రాలు జీవించాడు. ఆయన అనుసరించిన మార్గం సర్వమా నికి ఆదర్శం అన్నారు. విష్ణు ప్రితమ్ రెడ్డి మాట్లాడు తూ యేసు క్రీస్తు ప్రతి విషయంలో మనకు మార్గ దర్శిగా నిలిచాడు, ఈ లోకంలో ఆయ న చెప్పిన మాటలు, చేసిన బోధలు విని ఆచరిస్తే మనం ధన్యు లం అవు తామన్నారు. కల్వరి అపోస్త లిక్ పరిచర్యలు అధ్యక్షులు, పాస్టర్ బిట్టి జాన్, సామ్యూల్, వంశప్రసాద్, క్రిస్మస్ గీతాలు, క్రిస్మస్ విశిష్టత, ప్రార్థనలతో ఆధ్యాత్మిక వాతావర ణం నిం పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మోపూరి వెంకట రమణారెడ్డి కోటపాటి లక్ష్మయ్య మధు రెడ్డి బ్రహ్మానంద రెడ్డి మామిళ్ల బాబు ఖాదర్ ఖాన్ కుళ్లాయప్ప కోపూరి శ్రీనివాసులు ఆనంద్ గౌసియా షేక్ నాగరాణి గౌరీ నరసింహారెడ్డి మామి ళ్ళ నరసింహులు పుష్ప ఊర్మిళ చాంద్ బాషా పటా న్ మహమ్మద్ అలీ ఖాన్ అబ్దుల్ రసూల్ వేణు గోపాల్ సూర్యం అశోక్ ఉత్తన్న అమర్ వినయ్ పాల్గొన్నారు.

గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కడప జిల్లా పులివెందుల పట్టణంలో రాష్ట్రంలోని గ్రామీ ణ నిరుద్యోగ యువతకు స్కిల్ కాలేజ్ ద్వారా అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ విద్యా కోర్సు నందు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభి వృద్ధి సంస్థ అధికారి, శ్రీ డి. నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి లేదా ఇంటర్మీడియ ట్ డిప్లొమా చదివిన అభ్యర్థులకు వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. కావున ఆసక్తి కల అభ్యర్థులు డిసెంబర్ 24వ తేదీ లోపు హాజరు కావాల్సి ఉందన్నారు. సుమారు 100 రోజులపాటు శిక్షణ సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో భోజన వసతి కల్పిస్తారన్నారని తెలిపారు. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్ అందజేస్తారని వెల్లడించారు. అర్హతలను బట్టి ఉద్యోగ అవకా శాలు కల్పిస్తారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 63033 28587, 9494502629, 901053 2748 నంబర్ల పై సంప్రదించాలని నాగార్జున విజ్ఞప్తిచేశారు.

చిన్నారుల మధ్య జగనన్న జన్మదిన వేడుకలు: కౌన్సిలర్ ఇర్ఫాన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చిన్నారుల మధ్య చేశారు. అనం తరం చిన్నారులకు కేక్, చాక్లెట్లను పంచారు. కాసేపు చిన్నారులతో గడిపారు. అనంతరం వార్డులో పర్యటించి ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు సందర్భంగా వార్డులోని పలు వురికి చదు వుల మరియు ఆరోగ్య అవసరాలకు ఆర్థికంగా సహాయం చేశారు. జగనన్న నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు.

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా బ్రహ్మంగారి మఠం మండలం స్థానిక ఐదు రోడ్ల కూడలి నందు భారీ కేక్ కట్‌చేసి పేదలకు పండ్లు, దబ్బును, దుప్పట్లను పేదలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా ప్రజాప్రతినిధులు సుబ్బారెడ్డి, మన్యం శంకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొండావెంక ట్రామిరెడ్డి, పాలరామిరెడ్డి, రామయ్యరెడ్డి, జోగ య్య, బండిసుబ్బరాజు, సోమయ్య, రామగురివి రెడ్డితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేక్ కటింగ్‌తో ప్రారంభించి, పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మాట్లాడుతూ జననేత జగన్ అన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి 67 కోట్లు మంజూరు చేసి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడినందుకు మరోసారి మీడియా మిత్రుల ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ కమీషనర్ రంగస్వామి వార్డ్ కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షుడు లింగన్న, కుశెట్టి రాయుడు, గుడిపాడు బాబు, సర్పంచి బండి నాగేంద్ర బాబు, ఇంచార్జ్ ఏ సి కె రమణ, వెంకటేష్, సురేష్, భరత్ రఘురామయ్య, భూమిరెడ్డి సుబ్బరాయుడు, జమాల్,గౌస్,మాచనూరు సుబ్బరాయుడు, యాప రాల సుబ్బారావు, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి మండలంలో ఎంపీడీవో ఆఫీస్ వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ ఆధ్వర్యంలో ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నల్లారి తిమ్మారెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నల్లారి తిమ్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు కుల మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నవరత్నాలు భాగంగా పేదలందరికీ ఇండ్లు, వైయస్సార్ చేయూత ,జగనన్న తోడు, విద్యాదేవన, వసతి దీవెన , రైతు భరోసా, అన్ని వర్గాలకు, సమన్యాయ పాలనతో అవినీతికి తావు లేకుండా వాలంటీర్ల సహాయంతో పేద ప్రజలకి అందించడం జరుగుతుంది అని తెలిపారు. వైసిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి కేక్ కట్ చేసి బాణాసంచా పెంచి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూర్జహాన్, జడ్పిటిసి పద్మజ, వైసీపీ మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి సర్పంచ్, మైనారిటీ నాయకులు వేంపల్లి బావాజీ ,ఫయాజ్, ఎంపీటీసీ బోగేష్, వార్డ్ నెంబర్ ఖాదరబాషా, విశ్వనాథ్ ,సైడ్ బాషా, ఇందిరమ్మ కాలనీ ఖాదరవల్లి, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మైదుకూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదినం సందర్భంగా మైదుకూరులో పుట్టినరోజు వేడుకలు మైదుకూరులోని బద్వేల్ రోడ్ మార్కెట్ సర్కిల్ నందు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సేవాదళ్ ప్రెసిడెంట్ యువజన నాయకులు రాచమల్లు రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ కూడలిలో భవన నిర్మాణాన కార్మికులకు,పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆర్ ఆర్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో అనేకమందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ రాచమల్లు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల బాంధవ్యుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి వన్నెతెచ్చి నవరత్న పథకాల అభివృద్ధిలో అంచలంచలుగా కృషి చేస్తు ముఖ్యమంత్రి ప్రజా ఆదరణను పొందుతున్నాడని విద్యా వ్యవస్థనుండి వ్యవసాయ రంగం వరకు అనేక పథకాల ద్వారా వ్యవస్థను అభివృద్ధిచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పదవరోజు సమ్మెలో అంగన్వాడీలు ఉరితాళ్లతో నిరసన: ఏఐటీయూసీ

విశాలాంధ్ర -సుండుపల్లె : అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్తంగా నిరవదిక సమ్మెలో భాగంగా సుండుపల్లెలో పదవ రోజు అంగన్వాడీలు ఉరితాళ్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అంగన్వాడీలకు ఉరే శరణ్యమని పాదయాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీ నెరవేర్చకపోగా న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించకపోగా అంగన్వాడి కార్మికులను రాజకీయ నాయకులు చేత అధికారుల చేత రకరకాల చిత్రహింసలు పెడుతున్నారని బెదిరింపులకు పాల్పడుతున్నారని అంగన్వాడి సెంటర్లను తాళాలు పగలకొట్టినంత ఈజీగా అంగన్వాడి కార్మికులను ఏమీ చేయలేరని న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించక పోతే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా మా సత్తా ఏంటో చాటుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పది రోజులపాటు సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఎన్ని నెలలైనా ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు మా సమ్మె కొనసాగిస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని కార్మికులు నినాదాలతో మారుమోగించారు. ప్రతిపక్షంలో జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు అంగన్వాడీలకు మద్దతు ఇచ్చి అధికారం రాగానే దాడులు చేయించడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సుండుపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు సుజాత, సంధ్య, వీరబల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ, తులసి, స్వర్ణ, మడితాడు సుజాత, పద్మ, రజిని కుమారి, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

మరో 30ఏండ్లు సీఎం జగనే -ప్రజల ఆశీస్సులే జగన్‌కు శ్రీరామరక్ష

విశాలాంధ్ర-పీలేరు:-మరో 30ఏండ్లు సీఎంగా జగన్మోహనరెడ్డి ఆ దేవుడి,ప్రజల ఆశీస్సుల వల్ల సీఎం కు శ్రీరామరక్షగాఉండి కొనసాగిస్తారని సీఎం జన్మదిన వేడుకల్లో వైసీపీ నాయకులు ముక్తాకంఠంతో పేర్కొన్నారు. గురువారం పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రా రెడ్డి ఆధ్వర్యం లో వైసీపీ ముఖ్య నాయకులు, ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు,వైసీపీ కార్యకర్తలు, చింతల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్ని భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, రాకేష్ రెడ్డి,రెండవ సచివాలయ కన్వీనర్, యువకులు సునీల్ రెడ్డిలు మాటలాడుతు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జనజీవన ప్రయాణపు గ్లింప్స్ కోసం సీఎం జగన్ జన్మదినోత్సవం సందర్భంగా, ప్రజల మనిషి వైఎస్ జగన్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపటంలో మాతో కలవండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపిస్తూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నినాదమని పేర్కొన్నారు. అనంతరం అన్నదానా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

గుట్ట,కొండ పోరంబోకు ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల నుంచి కాపాడాలి

కడప సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : పెండ్లిమర్రి మండలంలో గుట్ట, కొండ పోరంబోగు ప్రభుత్వ భూములు మింగేస్తున్న కబ్జాదారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారికి కొమ్ముగాస్తున్న పెండ్లిమర్రి మండల తాసిల్దార్ ను సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కడప సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద పెండ్లిమర్రి మండలం కొండూరు గ్రామం ఉలవలపల్లె సర్వేనెంబర్ 1లో 100 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికార పార్టీ నాయకులు ప్రొక్లేన్స్ మిషన్‌లతో చదును చేస్తున్న పనులను తక్షణం నిలుపుదల చేయాలని నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కాపాడాలని బుధవారం కడప సబ్ డివిజనల్ కలెక్టర్ (ఆర్డిఓ) మధుసూదన్‌కి విన్నవించిన కబ్జాదారులపై తాసిల్దార్ చర్యలు తీసుకోకపోగా వారికి సహకరించడం మూలంగానే రాత్రి పగలు తేడా లేకుండా ఏదేచ్ఛగా పనులు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో రోజు,రోజుకు వంక వాగు, గుట్ట, కొండ, ఇనాం, చెరువు సంబంధించిన ప్రభుత్వ భూములను అధికార పార్టీ నాయకులు కబ్జాల పరంపర కొనసాగిస్తున్న మాకు ఏమీ తెలియదు అన్నట్లుగా రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండ్లిమర్రి మండల తాశిల్దార్ ఉదయ భాస్కర్ కు గత రెండు రోజులుగా స్థానిక ప్రజలు శివప్రసాద్ రెడ్డి, వెంకట రెడ్డి, వెంకటకొండారెడ్డి, ఓబులేసు, బాలాజీ తదితరులు గుట్ట,కొండపోరంబోకు స్థలం మూగజీవులైన ఎద్దులు, ఏనుములు, ఆవులు,గొర్రెలు మేకలు పక్షులు తిరిగేందుకు, తినేందుకు స్థలాన్ని కాపాడాలని విన్నవించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. కబ్జాకు పాల్పడుతున్న రామకృష్ణారెడ్డి, గురుదీప్ రెడ్డి బ్రదర్స్ వారే 2013 సంవత్సరంలో సదరు భూమిని పశువులు జంతువులు తిరిగేందుకు, మేత మేసేందుకు అవసరమని రెవెన్యూ అధికారులకు తెలియజేసి ప్రస్తుతం కబ్జాకు పాల్పడడం కంచె చేను మేసే విధంగా ఉందనీ వ్యంగంగా అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అనుచరులుగా చలామణి అయి రికార్డులు లేకపోయినా భూములు చదును చేస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సావంత్ సుధాకర్, మునయ్య, లింగన్న, నాగిరెడ్డి, పకీరప్ప పాల్గొన్నారు.

టాబ్స్ పంపిణీ

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి మండలం చదివేవాళ్ళపల్లి హైస్కూల్లో ప్రభుత్వం అందించిన 8వ తరగతి ఉచిత టాబు పంపిణీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్లారి తిమ్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాణ్యత మైన విలువలతో కూడి విద్య అందించడంలో ప్రధాన స్థానంలో నిలవడం అందువలన ఉచిత ట్యాబ్లు పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టరు. ఈ కార్యక్రమంలోఎంపీపీ వేంపల్లినూర్జహాన్, జడ్పిటిసి లోకవర్ధన్ పద్మజ, ఎంపీడీవో గంగయ్య, మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, రత్న శేఖర్ రెడ్డి, మైనారిటీ నాయకులు వేంపల్లి బావాజీ ఫయాజ్ ,ఖాదర్ భాషా,ఎంపీటీసీ బోగేష్, ఎంఈఓ కరీ ముల్లా , హెచ్ఎం సంపత్, ముబారక్, ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కో ఆప్షన్ నెంబర్ మహల్ కలీంభాష 20 కేజీల కేకును కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అభిమానులకు నాయకులకు తినిపించారు. అనంతరం కస్తూరిబా పాఠశాలలో కేక్ కట్ చేసి 8వ తరగతి విద్యార్థులకు 40 ట్యాబ్ లను అందజేశారు. అలాగే మండల వ్యాప్తంగా సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో100 ట్యాబ్ లు ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో 30 ట్యాబ్ లు మొత్తం 170 ట్యాబ్ లను పంపిణీ చేసినట్లు ఎంఈఓ వెంకటేష్ నాయక్ తెలిపారు అనంతరం జడ్పిటిసి ఇస్మాయిల్ కేక్ కట్ చేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రాజమ్మ,సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు,జేఏసీ కన్వీనర్ రెహమాన్ ఖాన్,ఎంపీటీసీలు సోమశేఖర్ రెడ్డి, నసీమాబాను, చంద్రకళ,అమరావతి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి శివారెడ్డి,రహీం భాష, మధుసుధన్ రెడ్డి,మోహన్ రెడ్డి,చంద్ర నాయక్, మధుసూదన్ నాయుడు,తోపాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బైజూస్ టాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు: -ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్తో కూడిన ట్యాబ్ల పంపిణీ మండల స్థాయి కార్య క్రమం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరిగింది. మండలంలోని 19 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 873 మందికి రెండవ సంవత్సరము ట్యాబులు మంజూరైనవి.మొదటి విడతగా నేడు 170 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు గ్రామ పంచాయితీ సర్పంచ్ షఫీ, మండల మహిళా కన్వీనర్ మహిత ముఖ్యఅతిథిలు గా పాల్గొన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ మురళీమోహన్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు వై.లోకేశ్వర రెడ్డి , పద్మావతి, స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు నటరాజన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త వైయస్ జగన్

విశాలాంధ్ర-వాల్మీకిపురం: సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వైసీపీ నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోనే పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు జగన్మోహన్ రెడ్డికే ఉన్నాయన్నారు. అదేవిధంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగేమండలంలోచింతపర్తి, గండ బోయిన పల్లె తోబాటు పంచాయతీల వారీగా వాడవాడలా జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చింతల శివానందరెడ్డి, మండల వైకాపా అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, సర్పంచి గంగులమ్మ, ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, సీనియర్ నాయకులు చింతల ఆనంద రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు, నాయకులు ఆనంద గాంధీపేట రఘు, మైనార్టీ నాయకులు,చికెన్ మస్తాన్ పోవేటి ఇబ్రహీం, షాహేదె, సాదిక్, మహబూబ్ బాషా, ఎంపీటీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మిట్స్ విద్యార్థులకు కంపెనీలపై అవగాహన

విశాలాంధ్ర -మదనపల్లె : మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల లోని ఏంసిఏ రెండవ సంవత్సర విద్యార్థులకు ఇండస్ట్రియల్ విసిట్ లో భాగంగా బెంగళూరు లోని ఎల్‌టి ఐ మైండ్ ట్రీ టెక్నాలజీస్ ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కళాశాల విద్యార్థులు కంపెనీలో గల నూతన టెక్నాలజీస్ పై మరియు కంపెనీ ఎన్విరాన్‌మెంట్ ను అక్కడ ఉన్న వారితో అడిగి తెలుసు కున్నారు. అసోసియేట్ ప్రెసిడెంట్ చందన్ విద్యార్థులకు బిల్డింగ్ కెరీర్ ఇన్ డేటా ఇంజనీరింగ్ మరియు ఓవర్ వ్యూ ఆన్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం విద్యార్థులకు ఈ పోటీప్రపంచం లో టెక్నాలజీ తో ముందుకు వెళ్లాలని, దిన దినం టెక్నాలజీ లో మార్పులు ఉన్నాయని ఆయన అన్నారు. విద్యార్థులు తో పాటు కలశాల ప్లేసెమెంట్ ఆఫీసర్ ద్రుపద్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తాం: పోలి మురళి రెడ్డి

విశాలాంధ్ర-రాజంపేట:మార్కెట్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలి మురళి రెడ్డి తెలిపారు. గురువారం బోయినపల్లి లోని మార్కెట్ యార్డులో మేడా మల్లిఖార్జున రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ మునక్కాయల సునీత, పోలి మురళి రెడ్డి ల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఇరువురు దంపతులు కావడం చేత సామరస్యంగా మార్కెట్టు, రైతాంగ అభివృద్ధికి కృషి చేయాలని మేడా మల్లిఖార్జున రెడ్డి సూచించారు. తమకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మేడా, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిలకు ఈ సందర్భంగా మురళి రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు నిధులు కేటాయించాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కోటి రెడ్డి సర్కిల్ వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జుల వలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు నిధులు కేటాయించాలని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు కొరవడుతున్న పట్టించుకోవడంలేదని ఇప్పటికే అద్దె భవనాలలోనే నడుస్తున్నాయని మూడు నెలలు గడుస్తున్నా మెనూ బిల్లులు చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా జిల్లాలో పలుచోట్ల పాలిటెక్నికల్ కళాశాలలకు శంకుస్థాపన రాళ్లు వేశారు తప్ప నిధుల కేటాయించి ప్రారంభించిన పాపాన పోలేదని, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, అదేవిధంగా డిగ్రీ కళాశాలలో నిధుల లేనితో విద్యార్థుల దైనందిన జీవితం కొట్టుమిట్టాడుతున్న పాలకులు మాత్రం ఆకాశాన్ని అంటే ఆర్భాటపు ప్రచారాలకు మాత్రం పెద్దపీట వేస్తున్నారని జిల్లాలో డిగ్రీ కళాశాలల పరిస్థితి కడుదయంగా ఉన్నదని అన్నారు. ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేయాల్సిన ప్రభుత్వం తన యొక్క వైఖరిని స్పష్టంగా తెలుపుతూ కార్పొరేట్ల ప్రభుత్వంగా మారుతున్నదని అన్నారు. అదేవిధంగా రాజశేఖర్ రెడ్డి గారి ఆశయాలకు వారసుడైన చెబుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రైవేట్ కళాశాలలో పీజీ చేస్తున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందించకుండా జీవో నెంబర్ 77 తీసుకొని రావడం హేయమైన చర్య అని ప్రాథమిక పాఠశాలను 513 పాఠశాలలు మూసివేత అంటే విద్యార్థులను చీకటి రోజుల్లోకి నెట్టి వేయడం కాదని అన్నారు. అదేవిధంగా మెగా డీఎస్సీ వదలకుండా మోసం చేస్తున్నాడని, నూతన విద్యా విధానంలో భాగంగా నాలుగు సంవత్సరాల డిగ్రీ చేయడం వల్ల విద్యార్థులు గందరగోళంలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే పునరాలోచించాలని అన్నారు యోగివేమన విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య నగర అధ్యక్ష కార్యదర్శులు బి అరుణ్ కుమార్, కే శివశంకర్, ఎల్ చంద్ర, శివతేజ, నాయకులు పీటర్, ప్రేమ్ కుమార్, లీలా కృష్ణ, లక్ష్మీనారాయణ, బన్నీ, అకిరానంద్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ వర్కర్ల నిరసన దీక్షకు జనసేన సంఘీభావం

విశాలాంధ్ర -రాజంపేట: అంగన్ వాడిల న్యాయ మైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ డిమాండ్ చేశారు. గురువారం రాజంపేట పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో పదవ రోజు అంగన్వాడి వర్కర్లు ఆయాలు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నిర్వహిస్తున్న సమ్మెకు జనసేన పార్టీ సంఘీభావం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ జనసేన పార్టీ ఎప్పుడు అంగన్వాడీ కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు. పది రోజులుగా అంగన్వాడి వర్కర్లు సమ్మె నిర్వహిస్తుంటే ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. వారికి కనీస వేతనం 26,000 ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మొన్న జరిగిన బహిరంగ సభలో టిడిపి జనసేన పార్టీ 2024లో ఉమ్మడిగా ప్రభుత్వం చేపడుతుందని చేపట్టిన వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కత్తి సుబ్బరాయుడు, భాస్కర్ పంతులు, కోత్తూరు వీరయ్య ఆచారి, చౌడయ్య, గోవర్ధన్ ఆచారి ,జనసేన వీర మహిళలు రజిత, శిరీష,సిఐటియు, ఏఐటీయూసీ నాయకులు చిట్వేల్ రవికుమార్ ,ఎమ్ ఎస్ రాయుడు, సికిందర్ అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి జగన్

రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : సంక్షేమ పథకాల సృష్టికర్త, నిరుద్యోగులకు ఆశాదీపం ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. గురువారం జగన్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఏకశిల గ్రాండ్ హెూటల్‌లో ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి భారీ కేక్‌ను ఒంటిమిట్ట మండలంలోని పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు వైసీపీ నాయకులు కూండ్ల ఓబుల్‌రెడ్డి, గొల్లపల్లె సర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి, కొండమాచుపల్లె సర్పంచ్ శివనారాయణ, వైసీపీ యువ నాయకులు పాలెం రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి కేక్‌ను అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జేసీబీ సుబ్బారెడ్డి, గడ్డం మల్‌రెడ్డి, కోయిలగుంట రామసుబ్బయ్య, మలకాటపల్లె నారాయణరెడ్డి, సాలాబాద్ రమణారెడ్డి, పాలెం రవిచంద్రారెడ్డి, సాలాబాద్ జనా ర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోర్ల బ్రహ్మానందరెడ్డి, మాధవరం రామసుబ్బారెడ్డి, పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం సీఎం జగన్

రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : భారతదేశంలో ఎవరు చేయని విధంగా సంక్షేమ పథకాలు ఒక వైపు అభివృద్ధి చేసి ఆదర్శమయ్యారని రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఒంటిమిట్ట మండల వైసీపీ అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులు రెడ్డి అన్నారు. గురువారం ఒంటిమిట్టలోని స్థానిక ఎంపీపీ కార్యాలయంలో 51వ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా హ్యాపీ బర్త్‌డే అంటూ వైసీపీ కార్యకర్తల ముందర వారిద్దరు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మడి నారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్ దున్నుతుల రఘురాంరెడ్డి, నర్వకాటి పల్లి సర్పంచ్ ఎమ్మెస్ వెంకటరెడ్డి, సర్పంచ్ ప్రతినిధి భాష,గురు మోహన్ రాజు, సి సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, బ్యాంక్ శివారెడ్డి, హై స్కూల్ కమిటీ చైర్మన్ షేక్ అజ్మతుల్లా, కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ రఫీ, వైఎస్ఆర్సిపి నాయకులు సయ్యద్ జాకీర్ హుస్సేన్, డీలర్ మస్తాన్, హెూటల్ సత్తార్, శేషారెడ్డి, ఎంసీ రమణారెడ్డి, తుమ్మలపెంట శీను,భాస్కర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల స్థాయి చెకుముకి పోటీలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల స్థాయి చెకుముకి పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సుండుపల్లి నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి జయన్న ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. మండలంలోని పది పాఠశాలల నుంచి,పాఠశాల స్థాయి విజేతలు ఈ పోటీలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి స్థానాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీకే రాచపల్లి,సాధించగా ప్రైవేటు పాఠశాలల్లో వశిష్ట హైస్కూలు మొదటి బహుమతి సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. జిల్లా స్థాయి పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి మన మండలానికి మంచి పేరు తేవాలని విజేతలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉన్నత పాఠశాల టి సుండుపల్లి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు రవి చంద్ర విద్యార్థులు

విశాలాంధ్ర-గాలివీడు: మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పరీక్షలలో ప్రతిభ చూపి జిల్లాస్థాయి పోటీలకు రవి చంద్ర స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్యాన్యుయేల్, షైజూ థామస్‌లు తెలిపారు. గురువారం మధ్యాహ్నం మండల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టాలెంట్ పరీక్షకు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ టాలెంట్ పరీక్షలలో రవి చంద్ర హైస్కూల్ విద్యార్థులు ప్రశాంత్ రెడ్డి , అఫ్తాబ్,ప్రణవి మొదటి స్థానం సాధించారు. టాలెంట్ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మేమంటోలు, మెరిట్ సర్టిఫికెట్స్ ,మెడల్స్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సుబ్బరాయుడు ,శివారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఆయా మండల కేంద్రాలలో వైసిపి నాయకులు కట్ చేసి పని చేశారు. అలాగే పులివెందుల పట్టణ పరిధిలోని వైయస్సార్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పులివెందుల బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురు ప్రసాద్, బత్తెన కుటుంబ సభ్యులు, బలిజ నాయకులు రక్తదానం చేశారు. ఆ తర్వాత పులివెందులలో ఉండే శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం నందు గూడూరు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ 51వ జన్మదినాన్ని పురస్కరించుకొని కేకును ఏర్పాటు చేసి ముఖ్య అతిథిగా వైయస్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా బలిజ సంఘం నాయకులు అందరూ కలిసి బలిజ సంఘం నందు ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరికీ పంచి పెట్టారు. బలిజ సంఘ సభ్యులైన చంటి ఆధ్వర్యంలో యువకులు అందరూ కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రార్థించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లెలో: పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో

గురువారం కౌన్సిలర్ మూలి గంగామహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ 51వ పుట్టినరోజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అలాగే మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో: సింహాద్రిపురంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి 51వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా

నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇక్కడి బస్టాండ్ లో ఉన్న దివంగత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వై.ఎస్.ఆర్.సి.పీ. నాయకులు పాలాబిషేకం చేసారు. పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్, హైస్కూల్, వై.ఎస్.ఆర్. జూనియర్ కాలేజిలలో కేకులు కత్తిరించి సి.ఎం. వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. పాటశాలల్లో విద్యార్థులకు వాటర్ బాటిళు ్ళ పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూస రామమోహన్ రెడ్డి, మండల వై.ఎస్.ఆర్.సి.పీ. ఇంచార్జ్ దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, వై.ఎస్.ఆర్.సి.పీ. నాయకులు వి.రాజగోపాల్ రెడ్డి, జి.మల్లికార్జున రెడ్డి, స్టేట్ డైరెక్టర్ కిషోర్ రెడ్డి, బి.ఎం.బ్రహ్మానంద రెడ్డి, భాస్కర్ రెడ్డి, ద్వారకానాథ రెడ్డి, నీలవర్ధన్ రెడ్డి, మధు రెడ్డి, శేఖర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్, శంకర్ రెడ్డి, విజయ్ రెడ్డి, కుమార్ రెడ్డి, మైనార్టీ నాయకులు బషీర్, ఎంపీటీసీ జాఫర్ ,మహమ్మద్, ముజాఫర్, నజీర్, ,షబ్బీర్, హాజీవల్లి, గౌస్, ఎస్సీ నాయకులు సర్పంచ్ రామ్మోహన్, గంగాధర్, భాస్కర్, ప్రసాద్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో: ముఖ్యమంత్రి జగన్‌తోనే విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని ఎంపీపీ రమాదేవి అన్నారు. స్థానిక జెడ్పీ

ఉన్నత పాఠశాలలో గురువారం సీఎం జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని విద్యార్థులకు ట్యాబ్‌లు, స్టీల్ వాటర్ బాటిళ్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే నాడు-నేడు కార్యక్రమం ద్వారా విద్యావ్యవస్థ బాగు చేసేందుకు వేలకోట్ల రూపాయలను ఖర్చు చేశారన్నారు. అలాగే ఇంగ్లీషు మీడియం బోధన ప్రవేశపెట్టిడం, విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేయడం ద్వారా డిజిటల్ బోధనకు నాంది పలికారన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేయగా 250 మంది విద్యార్థులకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సొంత నిధులతో స్టీల్‌బాటిళ్ల అందజేయడం గొప్పవిషయమన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, బాబురెడ్డి, మనోహర్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, జగన్‌మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

సందర్భంగా ప్రతి వైకాపా నాయకుడు, కార్యకర్త సేవా కార్యక్రమాల వైపు నడిచి అనాథలను ఆదుకోవాలని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డిలు పేర్కొన్నారు. సిఎం జగన్ రెడ్డి 52వ పుట్టిన రోజు సందర్భంగా గురువారం వైకాపా పార్టీ కార్యాలయంలో ఏపి సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ వలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 52 కేజీల కేక్ ను జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ వలి, ఎంపిపి లక్ష్మి గాయత్రిలు కట్ చేసి సంబరాలు చేపట్టారు. అదే విధంగా రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ వలి రక్తదానం కూడ చేశారు. అలాగే స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద హౌజ్ హౌస్ డైరెక్టర్ మునీర్ ఆధ్వర్యంలో కూడ కేక్ కట్ చేసి ప్రజలందరికి కేక్ పంపిణీ చేశారు. అలాగే నాగమ్మ నగర్ లో ఉన్న మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో, రాజీవ్ నగర్ కాలనీలోని మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలోని 70 మంది అనాథ వృద్ధులకు అయ్యవారిపల్లి సర్పంచ్ రామగంగిరెడ్డి, లక్ష్మి పావని ఆధ్వర్యంలో బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని తాళ్ళపల్లె గ్రామంలో బిసి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వడ్డరపు గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు మటన్ బాబా, మైనార్టీ నాయకుడు సాదక్ వలి, ఎంపిటిసిలు భారతి, అసాన‌య్య, కాణిపాకం దేవస్థానం డైరెక్టర్ కొండయ్య, ఎంపిటిసి కటిక చంద్ర శేఖర్, ముత్యాల ఆంజనేయులు, వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కుర్రాకుల వెంకటేష్, గండి ఛైర్మన్ రాఘవేంద్ర రావు, వార్డు సభ్యులు బండల షుకూర్, బికారి, డాక్టర్ హిదాయతుల్లా, టైల్స్ మౌలా, షేక్షావలి, కమతం రాజా, వైకాపా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి:ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ విద్యాబోధనలో చక్కటి మార్పులతో డిజిటల్ తరగతులు, మంచి రుచికరమైన భోజనాలు, విధ్యార్థి చదివి మంచి ప్రదేశంలో ఉండాలని, పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్ది విద్యార్థికి అమ్మఒడి, జగనన్నా వసతిదీవెన, విద్యా దీవెన, మధ్యాహ్న భోజనంలో మార్పులు, రుచికరమైన భోజనాన్ని అందిస్తుందని, ప్రతి విధ్యార్థి క్రమశిక్షణతో చదువుకొని ఉపాధ్యాయుల బోధనలు నేర్చుకొని ఉండాలని మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం నిర్మలాదేవి, ఎంపీడీఓ ఆఫీస్ సూపరింటెంట్ మల్లికార్జున, విద్యాశాఖ అధికారులు పుల్లయ్య, వెంకటేశ్వర్లు కలిసి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విధ్యార్థి చక్కగా చదువుకోవాలని, క్రమశిక్షణతో ఉండాలని, మార్చిలో జరగబోయే 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచిపేరు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పేరెంట్స్ కమిటీచైర్మెన్ నారాయణ, నరసింహారెడ్డి, ప్రభాకర్ రావు, వైకాపా మండల అధ్యక్షుడు రత్నకుమార్ యాదవ్, పాలారామిరెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు తెచ్చిన సీఎం

విశాలాంధ్ర- మైలవరం : రాష్ట్రములోని పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి జీవితాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి వెలుగులు నింపారని మండల అధ్యక్షులు చెరెడ్డి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి లు అన్నారు. గురువారం ఉదయం మండల కేంద్రమైన మైలవరం లో వున్నా రాజాఫౌండేషన్ లోని డాడీ హోమ్ లో అనాధ పిల్లలు మరియు వృద్దుల మధ్య సీఎం జగన్ 51వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి దంపతులు కేక్ కట్ చేసి తమ స్వంత నిధులతో డాడీ హోంలో అందరికి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలు చేసిన ఘనత జగన్‌దేనన్నారు. సీఎం జన్మదిన వేడుకలు డాడీ హోం చిన్నారుల మధ్య జరుపుకోవడం వారికి స్వంత నిధులతో విందు ఏర్పాటు చేయడం పట్ల డాడీ హోమ్ నిర్వాహకులు ఎంపిపి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి, ఆంజనేయులు, బాల కొండయ్య,విష్ణు వర్ధన్ రెడ్డి, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఎస్ఐ పోస్టుకు ఎంపికైన ఎర్రాని జ్యోతి

విశాలాంధ్ర- రామాపురం : అన్నమయ్య జిల్లా రామాపురం మండలం కల్పన చెరువు కస్పాకు చెందిన ఎర్రాని జ్యోతి. 2023 అక్టోబర్ 10వతేదిన ఎస్సై రాసింది . ఉద్యోగా లలో కర్నూల్ 4 జోన్లో మహిళా కోటాలో 6వ ర్యాంకు (219) మార్కులు సాధించి నట్లు ఆమె తెలిపారు. ఆమె తల్లిదండ్రులు ఎర్రాని లక్ష్మీదేవి .తండ్రి ఎర్రాని సుబ్బరాయుడు యాదవ్.ఆమె తల్లిదం డ్రులకు 5 మంది సంతానం ఉన్నారని. అందు లో ముగ్గురు ఆడపిల్లలు ఇద్దరు కుమారు లు ఉన్నారు. మొదటి అక్కా అంజనమ్మ రామాపు రం మండలంలో సిఆర్‌పిగా ఉద్యోగం చేస్తుందని. రెండో అక్కా శివకుమారి కడప ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో పోలీసుగా ఉద్యోగం చేస్తుందని మూడో అమ్మాయినీ నేను ఎర్రాని జ్యోతి ఇటీవల రాసిన ఎస్సై పరీక్షల్లో ఎస్ఐగా ఉద్యోగం సంపాదించుకున్నానని తెలిపారు. మొదటి తమ్ముడు లోకేష్ బీటెక్ పూర్తిచేసి జాబ్ కోచింగ్ లో ఉన్నరని. రెండో తమ్ముడు బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నట్టు తెలిపారు. నా తల్లిదండ్రులు నిత్యం వ్యవసాయం చేస్తూ మమ్మల్ని అందరినీ చదివించి ఉద్యోగాలు వచ్చే విధంగా కష్టపడాలని తల్లిదండ్రుల కష్టాన్ని తాము మరువలేనని ఆమె తెలిపారు. ఈమె విద్య అభ్యాసం కల్పనాయుని చెరువు గ్రామంలోని ఎంపిపి ఒకటి నుంచి 5 తరగతి వరకు. ఆరు నుంచి 10 వరకు లక్కిరెడ్డిపల్లి సంక్షేమ గురుకుల బాలికలు. ఇంటర్మీడియట్ పులివెందుల కాలేజీ నందు డిగ్రీ ఉమెన్స్ కాలేజీ కడప నందు విద్యాభ్యాసం చేశామన్నా రు. ఎస్సై ఉద్యోగం కొరకు కోచింగ్ సెంటర్ యూనిక్ స్టడీ సర్కిల్ హైదరాబాదు లోని చదివాను అన్నారు. ఎస్ఐ పోస్టు వచ్చినందుకు తల్లిదండ్రులతో పాటు గ్రామంలో ఆనందం వ్యక్తం చేశారు.

సీఎం వస్తున్నారంటే నోటీసులు తప్పవు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తున్నారంటే పోలీసులు నోటీసులు పరిపాటిగా మారిందని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సీ యం పుట్టిన రోజుకు వచ్చినా,పండుగ రోజు కు వచ్చినా,పర్యటన ఏదైనా,తెలుగుదేశం నాయకులు నోటీసులు కామన్.గా మారిందని అన్నారు.

కవులు, రచయితలారా... తరలి రండి..!

మన సాహితీ వైభవాన్ని చాటి చెబుతుదాం!

జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు మూల మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 2023 డిసెంబర్ 23, 24 తేదీల్లో జరిగే మహాసభల్లో తెలుగు సాహితీ వైభవాన్ని చాటి చెప్పేలా కవులు, రచయితలను తరలి రమ్మని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని కవులు, రచయితలు రచించి గతంలో ఆవిష్కరించని పుస్తకాలను మహాసభల్లో ఆవిష్కరించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రచయితలు ఇదివరకు ముద్రించిన పుస్తకాలేవైనా ఉంటే వాటిని సభల్లో ప్రదర్శించడంతో పాటు అమ్ముకోవడానికి వీలుగా వేదిక కల్పిస్తున్నట్లు తెలియజేశారు. సభా ప్రాంగణంలో పురాతన నాణేలు, జిల్లాకు చెందిన కవులు, కళాకారులు, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను, వ్రాతప్రతులు, ప్రాచీన వస్తువులు వంటివి ప్రదర్శించుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కావున ఆసక్తిగల కవులు, రచయితలు, కళాకారులు, ఇతర ప్రతిభావంతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన సాహితీ వైభవాన్ని దశదిశలా చాటేలా మహాసభలను విజయవంతం చేసుకోవాడానికి వైయస్సార్ జిల్లా రచయితల సంఘం తరపున ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం :పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఎదుట సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజులుగా అంగన్వాడీలో సమ్మె చేస్తుంటే సీఎం జగన్మోహన్ రెడ్డి స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. లక్షా పదివేల మంది మహిళలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో ఉన్నారని పేర్కొన్నారు. మహిళలు కన్నీరు కారుస్తే మంచిది కాదని పేర్కొన్నారు. శాంతియుతంగా సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వాన్ని సూచించారు. అంగన్వాడీ వ్యవస్థ కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అన్నారు. తెలంగాణలో మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చాలని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో అందరి సహకారంతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వారం రోజు లోపల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సీఎం స్పందించకపోతే ఓటు అనే ఆయుధంతో అంగన్వాడీలు తమ సత్తా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు విష్ణు ప్రియతమ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ఎన్ఎస్‌యుఐ బాబు, యూత్ కాంగ్రెస్ మధు రెడ్డి, చీకటి చార్లెస్, అలీ ఖాన్, లక్ష్మయ్య, నరసింహులు, పాలగిరి శివ, బాష, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అర్బన్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి అంజలీదేవి, డివైఎఫ్ఐ నగర్ కార్యదర్శి ఓబులేసు, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

మిల్లెట్స్ రెస్టారెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం రాజీవ్ పార్క్ దగ్గర సోనోవిజన్ సమీపంలో ప్రముఖ వ్యాపారవేత్తలు మనోజ్ కుమార్ రెడ్డి సునీల్ కుమార్ రెడ్డి శివ సాయి ఏర్పాటు చేసిన మిల్లెట్స్ రెస్టారెంట్ ను కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగాయపల్లె మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగర ప్రజలకు పౌష్టికాహారంతో కూడిన ఆహారాన్ని అందించేందుకు ఏర్పాటుచేసిన రెస్టారెంట్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కడప నగరవాసులకు తాటి బెల్లంతో కూడిన సూచి శుభ్రతతో కాఫీ, టీ,స్వీట్స్ అందించడం అభినందనీయమన్నారు. రెస్టారెంట్ యజమానులు మనోజ్ కుమార్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, శివ సాయిలు మాట్లాడుతూ రాష్ట్రంలో 132 వ బ్రాంచిగా కడపలో ఏర్పాటు చేసేమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారం ఇక్కడ లభిస్తుందన్నారు. ఇందు కోసం మంచి నైపుణ్యం కలిగిన సిబ్బందిని ఏర్పాటు చేసి అందరికీ అందుబాటులో ఉంచినట్లు వారు స్పష్టం చేశారు. తక్కువ ధరలతో నాణ్యమైన రుచికరమైన తాటి బెల్లం కాఫీ, తాటి బెల్లం స్వీట్స్ తాటి బెల్లం ఐస్ క్రీమ్స్ మా ప్రత్యేకత న్నారు. ఈ కార్యక్రమంలో రఘురాం, నారాయణరెడ్డి, నగర ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

కేఓఆర్ఎం కాలేజ్‌లో పిసిబి డిజైన్ పై వర్క్ షాప్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరములోని స్థానిక కే ఓ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నందు వారం రోజులపాటు పిసిబి డిజైన్‌పై ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఏపీఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో ఇండస్ట్రీ ట్రైనర్స్ ఉమామహేశ్వరరావు కుల్దీప్ రెడ్డి వారం రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగముగా ట్రైనర్స్ మాట్లాడుతూ పి సి బి డిజైన్ పై వారం రోజులపాటు ప్రాక్టికల్ గా వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కాలేజీ ప్రిన్సిపల్ జి లావణ్య మాట్లాడుతూ పి సి బి డిజైన్ యొక్క ఇండస్ట్రీ ప్రాముఖ్యతను విద్యార్థినీ విద్యార్థులకు వివరిస్తూ కే ఓ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎల్లప్పుడూ విద్యార్థిని విద్యార్థులకు ఇండస్ట్రీ రిక్వైర్మెంట్స్ అందించడానికి కాలేజీ కరస్పాండెంట్ మరియు సెక్రటరీ లిఖితా రెడ్డి తమ సహాయ సహకారాలను అందించడానికి ముందు అడుగులో ఉంటారని తెలియ చేశారు. ఇందులో భాగంగా ఈసీఈ విభాగ అధిపతి శ్రీమతి చంద్రకళ, రెడ్డి ప్రసన్న, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రెడ్డి మురళి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ తులసి కృష్ణ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

100 కేజీల కేక్‌తో సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర-గుర్రంకొండ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గుర్రంకొండ జడ్పీ హైస్కూల్ ఆవరణంలో గురువారం పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు 100 కేజీల కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచబెట్టారు ఈ సందర్భంగా శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నవ్యాంధ్ర రాష్ట్రానికి ఒక దిక్సూచి వలె పేదలకు అండగా ఉంటూ బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు అనేక సంక్షేమ పథకాల రారాజు జగన్మోహన్ రెడ్డి అని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు అనంతరం రైతుబంధు కేంద్రం, విలేజ్ క్లినిక్, సచివాలయం కార్యాలయాలను శంకుస్థాపన నిర్వహించారు. విద్యార్థులకు ట్యాప్ కంపెనీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సమ్మీరీ ముక్తియార్, ఆర్ బి కే చైర్మన్ జయచంద్ర రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు అప్పల అలియాస్ యోగేంద్ర, గుర్రంకొండ మాజీ సర్పంచ్ జమీర్ అలీ ఖాన్, సింగల్ విండో చైర్మన్ నక్క చంద్రశేఖర్, సచివాల కన్వీనర్ నాగేంద్ర ఎంపీటీసీ కదిరుల్ల రాజగోపాల్ నాగిని శివశంకర్ మురాసవలి ,ఆదినారాయణ,, ప్రకాష్ రెడ్డి నరసింహారెడ్డి మార్కెట్ చైర్మన్ రవి నాయక్ అధికారులు ప్రజలు పాల్గొన్నారు

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర-రామసముద్రం : అభివృద్ధి సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ కుసుమకుమారి జడ్పిటిసి రామచంద్రారెడ్డిలు తెలిపారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమం కోసం తండ్రి బాటలో పయనిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు కార్యక్రమంలో కన్వీనర్ నందు కుమార్ రెడ్డి వైస్ ఎంపీపీ గంగాధర్ నాయుడు భాస్కర్ గౌడ్ దొడ్డిపల్లి ఆనంద డాక్టర్ సి హెచ్ ప్రకాష్ రాధారెడ్డి ఉదయ్ శంకర్ రెడ్డి అంబరీష్ నారాయణ స్వామి కృష్ణప్ప విజయ్ కుమార్ రెడ్డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లిలో వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లిలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో చనిపోవడం గురువారం స్థానికంగా కలకలం రేపింది. పట్టణంలోని సీటీఎం రోడ్డు, పద్మావతి కళ్యాణ మండపం సమీపంలో కాపురం ఉంటున్న వెంకటేష్ (32) తను ఉంటున్న ఇంటిలో అనుమానస్పద స్థితిలో చనిపోయి ఉండ డాన్ని స్థానికులు గుర్తించారు. ఎస్సై వెంకటసుబ్బయ్య సిబ్బందితో మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని కుటుంబీకులు అందుబాటులో లేకపోవడంతో వెంకటేష్ అనుమానస్పద మృతికి గల కారణాలు తెలియ రాలేదు. మృతదేహానికి పంచనామా నిర్వహించారు.

రూ. లక్ష విలువైన పిడిఎస్ రేషన్ బియ్యం సీజ్..

ఈశ్వరమ్మ కాలనీకి చెందిన హబీబ్ అరెస్ట్...

విశాలాంధ్ర-మదనపల్లి : రూ. లక్ష విలువ చేసే పిడిఎస్ రేషన్ బియ్యంను మదనపల్లి ఒకటవ పట్టణ పోలీసులు గురువారం సీజ్ చేశారు. సీఐ వలి బసు కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. మదనపల్లి పట్టణం, దేవలం వీధిలోని మాలిక్ ఫంక్షన్ హాల్ సమీపంలో స్థానిక ఈశ్వరమ్మ కాలనీకి చెందిన హబీబ్ అక్రమంగా కర్ణాటకకు తరలించేందుకు పిడిఎస్ రేషన్ బియ్యాం 4వేల కిలోలు టెంపోకు లోడ్ చేసి అక్రమంగా కర్ణాటకకు తరలుస్తుండగా వెళ్లి వాహనం సహా పిడిఎస్ రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు. హబీబ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. పట్టుబడిన నిందితున్ని అరెస్ట్ చేశామన్నారు.

సుబ్బ లక్ష్మమ్మను పరామర్శించిన లక్ష్మీ రెడ్డి

టీడీపీ మహిళా సీనియర్ నాయకురాలు సుబ్బలక్షుమ్మ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 10 వ డివిజన్ కు సంబంధించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు సుబ్బలక్షుమ్మ గత కొన్ని రోజుల కిందట అనారోగ్యం కారణంగా ఆమె ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేరి చికిత్స అనంతరం ఆమె నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.. విషయం తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అలంకనపల్లె లక్ష్మీ రెడ్డి సుబ్బలక్షుమ్మ ఇంటికి వెళ్లి ఆమెను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సుబ్బలక్ష్మమ్మ తెలుగుదేశం పార్టీ లో ఆమె సేవలు చేశారని తెలిపారు. ఆమె త్వరగా కోలుకోవాలని పార్టీకి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి జంటగా నటించిన

మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ చూడండి

విలువైనబహుమతులుగెల్చుకోండి

ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో!

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందకు సిద్ధమైంది. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందించనుంది. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరో నవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డిసెంబర్ 24, ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో! మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథ లండన్ కు చెందిన మాస్టర్ చెఫ్ అయిన అన్వితా రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగుతుంది. పెళ్లి కాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి (నవీన్ పోలిశెట్టి)ని తన బిడ్డకు తండ్రిగా ఎంచుకుంటుంది. అన్విత ఉద్దేశం తెలియని సిద్ధూ ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేశాల గురించి తెలుసుకుని షాక్ అవుతాడు. సిద్ధూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా ? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేమిటి ? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. అన్విత ప్రయాణం తప్పకుండా అందరి హృదయాలను హత్తుకుంటుంది. అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో మురళీశర్మ, అభినవ్ గోమఠం, నాజర్, సోనియా దీప్తి, జయసుధ, తులసి, మహేష్ ఆచంట, భద్రం తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. మహేష్ బాబు.పి దర్శకత్వం, యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించింది. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానున్న ఈ సినిమాను మీరూ మిస్సవకండి ! వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌ను మరింత ఉత్సాహపరిచే విషయం ఏమిటంటే, జీతెలుగులో సినిమా ప్రసారం సమయంలో, ఛానల్ ఒక ఆకర్షణీయమైన పోటీని నిర్వహిస్తోంది. సినిమా ప్రసారం అంతటా ప్రేక్షకులు ఐదు ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కాంటెస్ట్‌లో పాల్గొనేందుకు వీక్షకులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు లేదా ఇచ్చిన నంబర్కు మిస్డ్కాల్ ఇవ్వవచ్చు. ప్రతి ప్రశ్న తరువాత లక్కీ విజేతలకు అద్భుతమైన బహుమతులుఅందజేస్తారు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఈ ఆదివారం సాయంత్రం 6గంటలకు జీ తెలుగులో మాత్రమే, తప్పక చూడండి !

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : చాపాడు మండలం చియ్యపాడు పంచాయతీ లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతి ఇంటింటికీ వెళ్లి అక్కచెల్లెమ్మలను, ప్రజలను కలసి బాబు ప్రకటించిన మ్యానిఫెస్టోలోని మహశక్తి పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి తో పాటు గ్రామ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం పుట్టినరోజు సందర్భంగా పాలసీ ఉచితం

విశాలాంధ్ర-కలికిరి: హెచ్ఎస్ఎం అధినేత బోగేష్ సంస్థ ద్వారా కలికిరి మండలంలోని కలికిరి మండలంలో ప్రతి ఇంటికి ఒకరికి పోస్ట్ ఆఫీస్ ద్వారా 15 లక్షల రూపాయల పాలసీని బోగేష్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బర్త్డే సందర్భంగా ఉచితంగా చేశారు. బోగేష్ సొంత ఖర్చుతో కలికిరి మండల ప్రజలకు పాలసీలు చేపించడం జరుగుతుంది కుల మతాలు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సహాయం అందించడానికి హెచ్ ఎస్ ఎన్ అధినేత బోగేష్ ఈ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది మొదటి రోజు దాదాపు 50 పాలసీలు ఉచితంగా చేయించారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బి కొత్తకోట: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురు వారం ఇందిరమ్మ కాలనీలోని ఐదవ సచివాలయంలో వాలంటీర్లు ప్రజలు కేక్ కట్ చేసి ఘనంగా బర్డే వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధిని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరెన్నో నిర్వహించుకోవాలని దేవుని ఆశీస్సులు ఆయన పై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రమాదేవి రాధ సుకన్య చంద్ర ప్రతాప్ సునీత మమత తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి పోటీలలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లి :జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పోటీలలో ఇంగ్లీష్ మీడియం పాఠశాల స్థానిక జ్ఞానోదయ పాఠశాల, తెలుగు మీడియం పాఠశాలల్లో సిటి ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారని జనవిజ్ఞాన వేదిక అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులు టి హరీంద్రనాథ్ శర్మ తెలిపారు. గురువారం స్థానిక విజయభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మండల స్థాయి పోటీలను నిర్వహించారు. ఇందులో విజేత లైన వారికి మెడల్స్, షీల్డ్‌లతోపాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఆదరిస్తున్న విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యాయులకు, యాజమాన్యాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పాఠశాల స్థాయి, మండల స్థాయిలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విజయభారతి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ సేతు, ఏ.తారకరామనాయుడు, సుధాకర్, గాలి రవీంద్ర, వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : స్థానిక బి. కోడూరులోని పునీత శౌరి వారి చర్చి విచారణ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన 170 మంది వృద్ధులకు పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, థోమాస్ రెడ్డి చిత్తా దంపతులు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. వాటిని సంస్థ ప్రతినిధులు ఎల్. ప్రసాదరెడ్డి వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భముగా వీరు మాట్లాడుతూ వృద్ధులు, నిరుపేదలు పండుగ సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో వారికి కొంత చేయూతనివ్వాలని ఉద్దేశంతో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి విచారణ గురువులు రెవరెండ్. ఫాదర్. అరుణ్ మరియు గ్రామాల నుండి వచ్చిన పెద్దలు, వృద్ధులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

జీతాలు పెంపుదల కోసం ఆశాలు పోరాటాలకు సిద్ధం కావాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-పీలేరు: ఏళ్ళ తరబడి అరకొర వేతనాలతో పని చేస్తున్న ఆశా వర్కర్లు వేతనాలు పెంపుదల కోసం పోరాటాలకు సమాయత్తం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ గురువారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఆశా కార్యకర్తలు పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో గర్భవతులకు, పసిపిల్లలకు ప్రజలకు అనేక వైద్య సేవలు అందిస్తూ రోజుకు అతి తక్కువ కేవలం 333 రూపాయలు తీసుకుంటూ దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారన్నారు ఇచ్చే అరకొర వేతనాలతో నెలల తరబడి వేచి చూసే పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. కనీస వేతనాలకు నోచుకోకుండా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు అమలు చేయకుండా అమ్మ ఒడి లాంటి సంక్షేమ పథకాలకు దూరం చేస్తున్నదన్నారు . ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని చేయాలని నాలుగున్నర ఏళ్ళుగా ఆందోళనలు చేస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.వేతనాలు పెంపు కోసం, ఇతర సమస్యల సాధనకోసం రాష్ట్ర వ్యాపిత ఆందోళనలకు శ్రీకారం చుట్టాలని కోరారు.

సీఎం దిగి రావాలి.. డిమాండ్లు నెరవేర్చాలి: సీఐటీయూ

విశాలాంధ్ర -రాజంపేట: ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీల డిమాండ్లు నెరవేర్చే వరకు ఉద్యమం ఆగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ తెలియజేశారు. గురు వారం సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుంచి మన్నూరులోని రూరల్ పోలీస్ స్టేషన్ వరకు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ర్యాలీగా వెళ్లి కొత్త బస్టాండ్ వద్ద వై.యస్ రాజశేఖర్ రెడ్డి కూడలి వద్ద మానవహారంగా నిలబడి నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగడుతూ నినాదాలు చేశారు. ఒక నెల వేతనం పోయినా ఉద్యమం మాత్రం ఆప బోమని ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎస్ రాయుడు, పట్టణ కార్యదర్శి సికిందర్, అంగన్వాడి కార్యకర్తలు రమాదేవి, సుజాత, ఈశ్వరమ్మ, శివ రంజని, విజయ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం గ్రామ సచివాలయ ఆవరణలో గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. జ్యోతి గ్రామ వైసీపీ నాయకులు జ్యోతి లక్ష్మీరెడ్డి, జ్యోతి శివకుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 52 కేజీల భారీ కేక్ ను రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఇంతటి ప్రజాదారణ పొందిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరాలంటే మళ్ళీ ప్రజా సేవకుడైన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి సభ్యులు ఉపాసి శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యేకుల రాజేశ్వరీ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, సయ్యద్ హిదాయతుల్లా, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, పెద్దపల్లి మాజీ సర్పంచ్ కెవి సుబ్బయ్య, వైసీపీ నాయకులు ఆలం గోపాల స్వామి, పెద్దపల్లి సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహ రెడ్డి, మల్లు వెంకట సుబ్బారెడ్డి, పాటూరు శివారెడ్డి, ఆలం కృష్ణ చైతన్య, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, యల్లారెడ్డి, మాధవరం 1 మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, బండి లక్ష్మీ రెడ్డి, రావుల సుబ్బా రెడ్డి, మాచునూరు సుబ్బారెడ్డి, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, చేపూరి ఓబయ్య, అవ్వారు జానకి రామయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం రాజంపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి నందు కేకు కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరంలో వైఎస్ఆర్సిపి అభిమానులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం పురపాలక కార్యాలయం నందు ఎంఆర్కెఆర్ కన్స్ట్రక్షన్ సంస్థ ద్వారా మేడా మల్లిఖార్జున రెడ్డి వాలంటీర్లకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ట్యాబులు పంపిణీ చేసిన ఎంపిపి

విశాలాంధ్ర - రాయచోటి రూరల్ : చిన్నమండెం మండల కేంద్రంలోని ఉర్దూ హైస్కూల్,గర్ల్స్ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులను యం.పి.పి సుధా మాధురి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు మన జగనన్న ట్యాబులు అందజేశారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవలనదే సీఎం ఉద్దేశ్యం ప్రతి ఒక్కరు మీ చదువుల కోసం మాత్రమే ట్యాబులు వాడాలని సినిమాలు చూడకూడదన్నారు. మీ చదువుల కోసం మాత్రమే ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు నాయుడు, హెడ్మాస్టర్లు పద్మజ, రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్లెస్ట్ బ్రయాన్ అనాధ ఆశ్రమంలో జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -పోరుమామిళ్ల : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా రంగసముద్రం పంచాయతీలోని బ్లెస్ట్ బ్రయాన్ అనాధాశ్రమంలో రాష్ట్ర ఆహార కమిషన్ చైర్పర్సన్ చిత్త విజయ్ ప్రతాపరెడ్డి బద్వేల్ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు చిత్త గిరి ప్రణీత్ రెడ్డి వీరి ఇరువురి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జగనన్న జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలతో రాష్ట్రాన్ని నడిపిస్తున్న టువంటి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారు మరిన్ని జన్మదిన వేడుకలు చేసుకోవాలని ప్రజలందరి ఆశీస్సులు వారికి ఎల్లప్పటికీ ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ముత్యాల ప్రసాద్ ఎంపీటీసీ మహబూబ్ పీరా, బాలుడు, చిన్నరాయుడు, కొండయ్య, భాష తదితరులు పాల్గొన్నారు.

రాజు పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన

విశాలాంధ్ర- రాజంపేట: జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజు పాఠశాలలో సీఈవో రఘురామరాజు, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు వివిధ రకాల పరిశోధనల నమూనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రఘురామరాజు మాట్లాడుతూ రామానుజన్ ఆచార్యుడిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జి శేషారెడ్డి, ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్ పుట్టినరోజును నమ్మక ద్రోహదినంగా ప్రకటించాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజును నమ్మక ద్రోహం దినంగా ప్రకటించాలని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రం లోని అన్ని ప్రాంతాల వారిని,అన్ని రంగాల వారిని,అన్ని వర్గాల వారిని నమ్మించి మోసగించారన్నారు. విద్యార్థులను, రైతులను, కార్మికులను, ముఖ్యమంత్రి పుట్టిన రోజు అయిన డిసెంబర్ 21 నీ నమ్మకద్రోహం దినంగా ప్రకటించడం సమంజసంగా వుంటుందని అన్నారు. అన్ని ప్రాంతాల వారిని,అన్ని రంగాల వారిని,అన్ని వర్గాల వారిని నమ్మించి మోసగించారన్నారు. దశ లవారీ మద్య నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పి మహిళలను మోసం చేశాడు.ఇలా అందరినీ మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజును నమ్మక ద్రోహ దినంగా ప్రకటించడం సమంజసమని తులసి రెడ్డి పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులుగా నారాయణస్వామి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర యువ సేన ఉపాధ్యక్షులుగా సాకే నారాయణస్వామి మాదిగను నియమించినట్లు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు మాదిగ, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్ములదిన్నె సుధాకర్ మాదిగలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిం దని రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు జనవరి 20వ తేది కడప నగరంలోని మున్సిపల్ కాంపౌండ్‌లో జరిగే మాదిగల రాజ కీయ సమన్వయ సభకు భారీగా జనసమీకరణ చేయడం జరుగుతుందన్నారు. 2024లో జరిగే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలలో అన్ని రాజకీయపార్టీలు మాదిగలకు ఎమ్మెల్యే మరియు ఎంపీ టికెట్లు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. రాష్ట్ర యువసేన అధ్యక్షులుగా నియమితులైన సాకె నారాయణ స్వామి మాదిగ మాట్లాడుతూ మాదిగలు ఐక్యమత్యంతో ఉండి తమకు రావాల్సిన హక్కుల గురించి పోరాడి సాధించుకుందాం అన్నారు. మాదిగలకు చట్టసభలలో సీట్లు కేటాయించాలని అప్పుడే మాదిగల అభ్యున్నతికి గళం విప్పే అవకాశం ఉంటుందన్నారు. మాదిగల ఐక్యత, అభ్యున్నతికి అస్కారం అవుతుందన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కారించాలి: టీడీపీ

విశాలాంధ్ర -మైలవరం : గత తొమ్మిది రోజులుగా రాష్ట్ర ములో తమ న్యాయమైన సమస్యల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కారం చూపాలని మండల టీడీపీ యువనేత దొడియం మల్లెల రవీంద్రరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షం లో వున్నప్పుడు జగన్ పక్క రాష్ట్ర అయినా తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీ ని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని అంగన్వాడీ ల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని లేదంటే టీడీపీ తరుపున ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రాబోయే ఎన్నికలలో టీడీపీ అధికరంలోకి రావడం ఖాయ మని వచ్చిన వెంటనే అంగన్వాడీ సమస్యల ను నెరవేరుస్తా మని హామీ ఇచ్చారు. రానున్న ఎన్ని కలలో జమ్మలమడుగు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న భూపేష్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గం ప్రజలను కోరారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ సీనియర్ నాయకులు పెదబల్లి గణేష్‌రెడ్డి, యువ నాయకులు ప్రదీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండు కూడలిలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ యువనాయకులు నిత్యపూజయ్య, పుల్లారెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, చంద్ర, అన్నమయ్య, పవన్‌కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

మంచి మనసున్న నేత జగన్: ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: మంచి మనసున్న నేత మన సీఎం జగన్ అని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కొనియాడారు. పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాటర్ బాటిల్(స్టీల్) స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి ప్రభుత్వము అధిక ప్రాధాన్యత నిస్తోం దన్నారు. నాడు- నేడు కార్యక్రమంలో పాఠశాలు సరికొత్త రూపాంతరం సంతరించుకున్నాయన్నారు. అలాగే అమ్మ ఒడి పథకం ద్వారా ముఖ్యమంత్రి జగన్ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. విద్యా దీవెన, విద్యా వసతి దీవెన వంటి పథకాలు సీఎం జగన్ కు కీర్తి ప్రతిష్టలు తెచ్చాయన్నారు. హాస్టల్ విద్యార్థులకు కూడా ఏ ఒక్కటి కొరత లేకుండా అన్ని సదుపాయాలు కల్పించా ల న్నారు. జగనన్న ప్రవేశ పెట్టిన నవరత్నాలు రాష్ట్ర వ్యాప్తంగా ఆదరణ పొందాయన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలం గా నాటుకు పోయిందన్నారు. భవిష్యత్తు దృష్ట్యా సాంకేతిక పరిజ్ఞానం కోసం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు అందజేయడం చారిత్రకమన్నారు. ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు విద్యార్థుల నడుమ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు కూరగాయల మార్కెట్ లోని వ్యాపారస్తులకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి గుర్తింపుకార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కూరగాయల మార్కెట్‌లోని వ్యాపారస్తులందరికి గుర్తింపు కార్డులు అందచేయడంతో పాటు కొత్తగా ఏర్పాటుచేసే కూరగాయల మార్కెట్‌లో వారందరికి వ్యాపారానికి రూంలను ఏర్పాటు చేసేందుకే అన్నారు. ఏ మున్సిపాల్టీ చేయని విధంగా రూ.52కోట్ల రూపాయలతో నూతన మార్కెట్‌నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. మార్కెట్‌లో వ్యాపారస్తుల కు గుర్తింపుకార్డులు అందచేయాలని మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్‌లో రెజ్యులేషన్ పాస్‌చేసి ఇక్కడ వ్యాపారస్తులందరికి భద్రత, భరోసా కల్పిస్తున్నామని అన్నారు. వ్యాపారస్థులకు ప్రతిపక్షాలు ప్రతిపక్షాలు మాటలను పట్టించుకోవద్దని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, వడ్ల ఖలీల్, కమాల్, జీలాని, జింకా విజయలక్ష్మి, పోరెడ్డి నరసింహారెడ్డి, కల్లూరు నాగేంద్రరెడ్డి, మార్కెట్ అసోసియేషన్ కమిటీమెంబర్లు వల్లిబాష, ఎస్. ఖాసీం, ఎన్.జాఫర్‌హుస్సేన్, టీఈ దాదాపీర్, మహేంద్ర, షబ్బీర్, సుబహాన్, వేణుగోపాల్‌రెడ్డి, ఖాజామొహిద్దీన్, అల్లాబకాష్, ఖాజావల్లి, యాకూబ్, అన్సర్, వెంకటరాజు తదితరులు పాలొన్నారు.

యువగళం- నవశకం విజయవంతం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు బాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎమ్మెల్యే పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణ ను ఒకే వేదిక మీద చూసేసరికి వైసీపీ ప్రభుత్వంకు మరింతగా భయం పుట్టుకుందని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ జనసేన టీడీపీ పొత్తు వ్యక్తి గత ప్రయోజనాలకు కాదు. 5 కోట్ల ఆంధ్రుల బౌష్యత్తుకు కోసం పెట్టుకున్న పొత్తు అని తెలిపారు. అయిదు లక్షల జనాభా హాజరుతో యువగళం నవశకం విజయవంతం అయ్యిందని విచ్చేసిన అశేష జనవాహినికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి గగ్గుటూర్ నజీర్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాదెండ్ల దస్తగిరి, బాబయ్య మైనారిటీ నాయకులు ర్. అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్ ల ద్వారా నాణ్యమైన విద్య

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ట్యాబ్ ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చునని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం 8వ తరగతి చదివే లక్కిరెడ్డిపల్లె బాలుర ,బాలికల, ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రెండవ విడత ట్యాబ్ లను స్థానిక ఎంఈఓ లు చక్రే నాయక్ , వెంకట సుబ్బయ్యలతో కలిసి పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ బైజూస్ పాఠాలు విద్యార్థుల పాలిట వరమని అన్నారు. విద్యాపరంగా ప్రపంచంతో పోటీ పడేందుకు ఈ పాఠాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ మాట్లాడుతూ బైజూస్ తో ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడంతో ప్రభుత్వ బడులలోని విద్యార్థు లందరికీ ఉచితంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి యువ నాయకులు మద్దిరేవుల అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ట్యాబ్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

... ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

(మొదటి పేజీ తరువాయి) రాత్రి పగలు తేడా లేకుండా ఏదేచ్ఛగా పనులు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో రోజు,రోజుకు వంక వాగు, గుట్ట, కొండ, ఇనాం, చెరువు సంబంధించిన ప్రభుత్వ భూములను అధికార పార్టీ నాయకులు కబ్జాల పరంపర కొనసాగి స్తున్న మాకు ఏమీ తెలియదు అన్నట్లుగా రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండ్లిమర్రి మండల తాశీల్దార్ ఉదయ భాస్కర్ కు గత రెండు రోజులుగా స్థానిక ప్రజలు శివప్రసాద్ రెడ్డి, వెంకట రెడ్డి, వెంకటకొండారెడ్డి, ఓబులేసు, బాలాజీ తదితరులు గుట్ట,కొండపోరంబోకు స్థలం మూగజీవులైన ఎద్దులు, ఏనుములు, ఆవులు,గొర్రెలు మేకలు పక్షులు తిరిగేందుకు, తినేందుకు స్థలాన్ని కాపాడాలని విన్నవించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. కబ్జాకు పాల్పడుతున్న రామకృష్ణారెడ్డి, గురుదీప్ రెడ్డి బ్రదర్స్ వారే 2013 సంవత్సరంలో సదరు భూమిని పశువులు జంతువులు తిరిగేందుకు,మేత మేసేందుకు అవసరమని రెవెన్యూ అధికారులకు తెలియజేసి ప్రస్తుతం కబ్జాకు పాల్పడడం కంచె చేను మేసే విధంగా ఉందనీ వ్యంగంగా అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అనుచరులుగా చలామణి అయి రికార్డులు లేకపోయినా భూములు చదును చేస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు.

ఎమ్మార్పీఎస్ మహిళా ఉపాధ్యక్షురాలిగా రాజేశ్వరి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఏపీ ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా దాసరిగాళ్ల రాజేశ్వరిని నియమిం చినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ తెలిపారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణరాజు ఆదేశాల మేరకు ప్రొద్దు టూరుకు చెందిన దాసరి గాళ్ల రాజేశ్వ రిని రాష్ట్ర మమిళా ఉపాధ్యక్షురా లిగా నియమించినట్లు సుధాకర్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కొండాపురం: వైఎస్సార్ సీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 51వ జన్మదినం సందర్భంగా కొండాపురంలోని పార్టీ కార్యాలయం నందు పార్టీ మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నా కోరిక ప్రకారం వైనాట్ 175 నినాదం తో ముందుకు వెల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబన్నపేట ప్రతాప్‌రెడ్డి, కొండురామిరెడ్డి, ఉప మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, కొండాపు రం రామాంజినేయ లరెడ్డి, ముచ్చుమర్రి సత్యారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 51 వ జన్మదిన వేడుకలు గురువారం ఉదయం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో, ఎస్టీ మిని బాలికల గురుకుల పాఠశాల లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పేదలకు బట్టలు పంచిపెట్టారు. ఫారెస్టు గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పంజం సుకుమార్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, ముప్పాల హేమవర్మ,సిడి నాగేంద్ర యాదవ్, ముద్దలూరు సుబ్బరామరాజు, పాలెంకోట రత్నమ్మ,అన్సర్ భాష, కొొరెడ్డి శిద్దయ్య, ముజీబ్, గునిశెట్టి రమేష్ బాబు, బుడిగి శివయ్య, తోట శివసాయి, కొండూరు సుదర్శన్ రాజు, కంపరాజు నాగేంద్రరాజు, తొండం రాజేంద్ర,పందేటి జనార్దన్ రాజు, సింగమాల రాజగోపాల్, మారెళ్ల రాజేశ్వరి,చందు,కసరం అరుణ, రౌఫ్, ఆంజనేయులు,పాలెం కోట చంద్రయ్య, దామర్ల సిద్దయ్య, డివి రమణ, సింగమాల వినోద్ కన్నా,అంబటి మురళి తదితరులు పాల్గొన్నారు.